ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30-08-2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జపాన్ స్థానిక ప్రభుత్వాలు, భారతీయ రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం పలు రంగాల్లో అభివృద్ధికి దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పలు ప్రతీకార సుంకాలను ఆ దేశంలోని ఫెడరల్ అప్పీల్స్ కోర్ట్ కొట్టి వేసింది. దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్తామని ట్రంప్ తెలిపారు.

3. జమ్మూ కశ్మీర్ లో ఈరోజు జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో 10 మంది చనిపోయారు. మరికొందరు గల్లంతయ్యారు.

4. కర్ణాటక తీరప్రాంతం , హిమాచల్ ప్రదేశ్ , పంజాబ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది.

**DAY PM-JAPAN**

15వ భారత్, జపాన్ సదస్సులో ప్రారంభమైన స్టేట్ ప్రీ ఫెక్చర్ భాగస్వామ్య ఒప్పందం ఉభయ దేశాల మధ్య వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, పర్యాటక, భద్రత, నైపుణ్య, సాంస్కృతిక రంగాల్లో ప్రగతికి దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. టోక్యోలో 16 ప్రీ ఫెక్చర్ల గవర్నర్ల సమావేశంలో మాట్లాడుతూ... భారత్, జపాన్ దేశాల మధ్య వర్తమాన ఒప్పందాలు ప్రాచీన కాలం నుండి ఉన్న నాగరిక సంబంధాల మూలాల ఫలితంగా మేలైన రీతిలో

కొనసాగుతున్నాయని అన్నారు. భారత్, జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, భౌగోళిక భాగస్వామ్యం వివిధ రంగాల్లో స్టేట్ ప్రీ ఫెక్చర్ ఒప్పందానికి మరింత ఊపునిచ్చే తరుణం ఆసన్నమైందని మోదీ వివరించారు. నూతన కార్యక్రమం ద్వారా తయారీ, సాంకేతికత, ఆవిష్కరణ, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అంకుర పరిశ్రమలు, మొదలైన రంగాల్లో లబ్ధి పొందేందుకు కృషి సాగించాలని నరేంద్రమోదీ చైనా లోని స్థానిక ప్రభుత్వ గవర్నర్లను, భారతీయ రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

**NSD**

**MORN PM-JAPAN**

రెండు రోజుల జపాన్ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు రెండవ రోజు టోక్యోలో నేషనల్ గవర్నర్స్ అసోసియేషన్ సభ్యులతో ముచ్చటించిన  అనంతరం జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇషిబా తో కలిసి షింకెన్సన్ బుల్లెట్ ట్రైన్ లో మియాగీ లోని సిండై బయలుదేరి వెళ్లారు. అక్కడ సెమీ కండక్టర్ పరికరాల ఉత్పత్తికి సంబంధించిన టోక్యో ఎలక్ట్రాన్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు. సెమీ కండక్టర్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించి దిగుమతులను తగ్గించేం లక్ష్యంతో జపాన్ ఈ కర్మాగారాన్ని నిర్వహిస్తుంది. నిన్న జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో సెమీ కండక్టర్స్ సరఫరాను మెరుగుపరిచే చర్యలో భాగంగా ఉభయ దేశాలు ఆర్థిక భద్రతా కార్యక్రమం పైనా, ఇతర వ్యూహాత్మక రంగాల పైన చర్చ సాగించాయి. సెండై లో ఫ్యాక్టరీ సందర్శన అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ SCO శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనా బయలుదేరి వెళతారు.

**NSD**

**PUTIN-SCO**

షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనాలో పర్యటించనున్న నేపధ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పశ్చిమ దేశ సుంకాల విధింపుపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. భౌగోళిక వాణిజ్యంలో విధించిన వివక్షాపూరిత సుంకాల పట్ల రష్యా, చైనా

సంయుక్తంగా వ్యతిరేకిస్తున్నట్లు అధ్యక్షుడు పుతిన్ చైనా దేశపు వార్తా సంస్థకిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. వర్తమాన సవాళ్లను, ముప్పును ఎదుర్కొనే సామర్థ్యాన్ని షాంఘై సహకార సదస్సు పెంపొందిస్తుందని రష్యా అధినేత చెప్పారు. అధ్యక్షుడు పుతిన్ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా చైనాలో బుధవారం వరకు ఉంటారు.

**NSD**

**US-TARIFFS STAY**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పలు ప్రతీకార సుంకాలను ఆ దేశంలోని ఫెడరల్ అప్పీల్స్ కోర్టు కొట్టి వేసింది. దిగుమతి సుంకాలు అత్యవసరంగా విధించే అధికారాలను అధ్యక్షుడు వినియోగించుకోవడం చట్ట వ్యతిరేకమని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది ప్రారంభంలో ఈ అధికారాన్ని అధ్యక్షుడు ట్రంప్ వినియోగించడం ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ యాక్ట్ కు విరుద్ధమని న్యాయస్థానం తెలిపింది. అయితే ఈ అంశంపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు న్యాయస్థానం అక్టోబర్ 14 వరకు గడువు నిచ్చింది. అప్పటి వరకు సుంకాలు అమలులో ఉంటాయి. నిన్న ఈ నిర్ణయం వెలువడగానే ఇది పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ట్రంప్ తెలిపారు. ఈ నిర్ణయానికి కట్టుబడితే అమెరికా సంయుక్త రాష్ట్రాలకు నష్టం కలిగిస్తుందని ట్రంప్ ట్రూత్ సోషల్ మాధ్యమంలో తెలిపారు. సుంకాలు అమలులో ఉంటాయని, శ్వేతసౌధం డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కుష్ దేశాయ్ స్పష్టం చేశారు.

**NSD**

**PUTIN-INDIA VISIT**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్‌లో  మన దేశంలో పర్యటిస్తారు. అమెరికా వాణిజ్య సుంకాల పెంపు, ఉభయ దేశాల మధ్య ఒప్పందాలు అధికమవుతున్న నేపధ్యంలో పుతిన్ పర్యటన జరగనుంది. రష్యా అధ్యక్షుడు తమ భారత పర్యటన వివరాలను గురించి చైనాలో నరేంద్రమోదీతో జరిపే సమావేశంలో చర్చిస్తారని రష్యా విదేశీ విధాన సహాయకుడు యూరి

ఉషాకోవ్ మాస్కోలో విలేకరులకు తెలిపారు.    SCO సదస్సు జరిగే టియాంజిన్ లో ఉభయ నేతలు సోమవారం కలుసుకోనున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్ వస్తువులపై డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన కొన్నాళ్లలోనే రష్యా అధ్యక్షుని పర్యటన సమాచారం వెల్లడైంది.

## NSD

### THE TELANGANA ASSEMBLY

తెలంగాణ రాష్ట్ర శాసనసభ , శాసన మండలి సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. శాసన సభ మొదటి రోజు , జూబ్లీ హిల్స్ సిట్టింగు సభ్యులు మాగంటి గోపినాథ్ మరణం పట్ల సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని   అన్ని   పక్షాల సమర్థించాయి. మాగంటి గోపీనాథ్ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్నీ తీవ్ర విచారాన్నీ తెలియజేస్తూ , సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం శాసనసభ రేపటికి వాయిదా పడింది.

### MSL

## J&K-CLOUDBURST

జమ్మూ కశ్మీర్ లో రాంబన్ జిల్లా రాజ్ ఘర్ తహిసిల్ పరిధిలోని ద్రుపద గ్రామంలో ఈరోజు సంభవించిన మేఘ విస్ఫోటనం వల్ల ముగ్గురు మరణించారు. మరో ఇద్దరి జాడ తెలియడం లేదు. జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు, స్థానిక పోలీసులు - సహాయ రక్షణ చర్యలకై ఆ ప్రాంతానికి బయలుదేరాయి. ఇప్పటి వరకు మూడు మృతదేహాలను వెలికితీశారు. మిగతా ఇద్దరి కోసం గాలింపు సాగిస్తున్నారు. ఆకస్మిక మేఘ విస్ఫోటనంతో వరదలు, ముంచెత్తటంతో ఆ ప్రాంతంలో ఆస్థుల విధ్వంసంతో పాటు ప్రజా జీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. సహాయ చర్యలు కొనసాగిస్తూనే బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందిస్తున్నారు.

### J&K LANDSLIDE

మరోవైపు, రీజీ జిల్లా లోని మారుమూల గ్రామంలో ఈ తెల్లవారుజామున భారీ వర్షానికి కొండ

చరియలు కూలిపడి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మరణించారు. రక్షణ బృందాలు ప్రమాద స్థలానికి బయలుదేరాయి. మృతదేహాలను వెలికితీశారు. కొండ ప్రాంతంలో నివసిస్తున్నవారు ముఖ్యంగా కొండచరియలు కూలిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల దృష్ట్యా ప్రమాదకరమైన ఇళ్లలో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు కోరారు.

**NSD**

**IMD**

కర్ణాటక తీరప్రాంతం, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. ఈశాన్య రాష్ట్రాలు, బీహార్, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, దేశంలోని దక్షిణా దిలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. అండమాన్ , నికోబార్ దీవులు, బీహార్, జమ్మూ-కాశ్మీర్-లడఖ్-గిల్గిట్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

**NSD**
**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 12 5వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

**SINGHAL:HC DP-II 30.08.2025**
**DAY PM-JAPAN**

Prime Minister Narendra Modi has said that the State-Prefecture

Partnership Initiative launched during 15th India-Japan Annual Summit will give a boost to trade, technology, tourism, skills, security and cultural link between the two countries. Addressing the Governors of 16 prefectures in Tokyo, PM Modi said that India-Japan contemporary ties, drawing vitality from the age-old civilizational connections between the two countries, have continued to flourish. Highlighting the momentum in the India-Japan Special Strategic and Global Partnership across domains, he emphasised that time had come to give a renewed push to State-Prefecture engagement, going beyond the ties centred around Tokyo and Delhi. Prime Minister Modi urged the Governors and Indian State governments to leverage the new initiative and forge partnerships in the fields of manufacturing, technology, innovation, mobility, next-generation infrastructure, start-ups and SMEs. Prime Minister invited the Governors to participate in India's growth story. Following the talks, Prime Minister Modi and his counterpart Shigeru Ishiba reached Sendai in Miyagi Prefecture by Shinkansen-bullet train. In Sendai, the two leaders visited the Tokyo Electron factory, a major manufacturer of semiconductor production equipment. After the factory visit, Prime Minister Modi will travel to China to attend the SCO Summit.
<><>**Om Awasthi, Tokyo, MAIL, 1122 HRS.**

**REV MORN PM-JAPAN**

Prime Minister Modi reached Tokyo yesterday on a two-day visit to Japan. Our correspondent covering the Prime Minister's visit to Japan shares details of Mr. Modi's engagements scheduled for Day 2.

**(V/C-OM AWASTHI)**

"On the second day of the 15th India-Japan Annual Summit, Prime Minister Narendra Modi today interacted with members of the National Governors Association in Tokyo. Following the talks, Prime Minister Modi and his counterpart Shigeru Ishiba departed for Sendai in Miyagi Prefecture by Shinkansen-bullet train. In Sendai, the two leaders will visit the Tokyo Electron factory, a major manufacturer of semiconductor production equipment. Japan is aiming to reduce its dependence on imports and build its own resilient semiconductor supply chain-an objective shared by India. During the bilateral talks held yesterday, India and Japan launched an economic security initiative to promote supply chain resilience in semiconductors and other strategic sectors. From Sendai, after the factory visit, Prime Minister Modi will travel to China to attend the SCO Summit.

Om Awasthi, Akashvani News, Tokyo."
**CB/PIB/MEA/OM AWASTHI/TOKYO/MAIL/0659 HRS**

**SWATI MP-II 30.08.2025**

**PUTIN-SCO**

Russian President Vladimir Putin has blasted Western sanctions ahead of his visit to China for the Shanghai Cooperation Organisation (SCO) summit. In an interview to China's news agency, President Putin said, Russia and China jointly opposed discriminatory sanctions in global trade. The Russian leader said, the SCO summit will strengthen the capacity to respond to contemporary challenges and threats, and consolidate solidarity across the shared Eurasian space. He added, all this will help shape a fairer multipolar world order. President Putin will be in China till Wednesday on a four-day visit. The Russian leader will first attend the two-day summit of the Shanghai Cooperation Organisation (SCO) in the northern Chinese port city of Tianjin. President Putin will then travel to Beijing to hold talks with Chinese President Xi Jinping and attend a military parade commemorating the end of World War Two.

<><><> **SANYUKTA/NET/IANS/0723**

**SWATI MP-II 30.08.2025**

**PUTIN-INDIA VISIT**

Russian President Vladimir Putin will pay an official visit to India in December this year, amid growing ties between the two nations following US trade tariffs. Kremlin foreign policy aide Yuri Ushakov told reporters in Moscow that the Russian President will discuss preparation for the December visit to India during the meeting with Prime Minister Narendra Modi in China. The two leaders will meet on the sidelines of the Shanghai Cooperation Organisation (SCO) Summit in China's Tianjin on Monday. The announcement comes days after US President Donald Trump imposed tariffs on Indian goods in response to New Delhi's purchases of Russian oil.
<><><>**SANYUKTA/NET/0725**

**SWATI MP-II 30.08.2025**

**US-TARIFFS STAY**

In US, a federal appeals court has struck down several reciprocal tariffs imposed by US President Donald Trump, saying he unlawfully leaned

on emergency powers to impose the import taxes. The court observed International Emergency Economic Powers Act does not authorize tariffs like the ones President Trump used the law for earlier this year. The court, however, left the tariffs in place till 14th of October to give the Trump administration time to appeal to the Supreme Court. Soon after the decision was announced yesterday, the US President denounced it as highly partisan and vowed to appeal to the Supreme Court. In a post on Truth Social Mr Trump said, if allowed to stand, this decision will destroy the United States of America. White House Deputy Press Secretary Kush Desai said, the tariffs remain in effect.

The ruling applies mostly to the reciprocal tariffs imposed by invoking the International Economic Emergency Powers Act (IEEPA) and not to the others set under the national security provisions. The 25 per cent reciprocal tariff that hit India will certainly be removed under the ruling if it survives the Supreme Court challenge. It was not explicit if the punitive 25 per cent tariff for buying Russian oil is covered by the court ruling because Homeland Security Secretary Kristi Noem said it was to address threats to the United States by Russia. The court ruling does not cover the duties imposed on steel, aluminium and copper under national security provisions, leaving open the possibility that the oil tariff may stand.

<>**SANYUKTA/IANS/0740**

**SWATI::DIVYA DP-I 30.08.2025**

**J&K-CLOUDBURST**

In Jammu and Kashmir, at least three people lost their lives and two others are missing after a cloudburst struck Drupda village in the Rajgarh tehsil of Ramban district today. Rescue teams from the National Disaster Response Force (NDRF), State Disaster Response Force (SDRF), and local police have been rushed to the area. Three bodies have been recovered so far, and search operations are underway to trace the missing individuals. The sudden cloudburst triggered flash floods, damaging property and severely disrupting normal life in the region. Authorities are working to provide immediate relief to the affected families while rescue efforts continue.More details are awaited.

**N. GULSHAN RAINA/ JAMMU /MAIL/0855 HRS.**

**SINGHAL:HC DP-I 30.08.2025**

**J&K LANDSLIDE**

In Jammu and Kashmir, seven members of a family died after a landslide triggered by heavy rainfall flattened their house in a remote village in the Reasi district early today. Rescue teams, including personnel

from the police, SDRF, and local administration, were dispatched immediately, and all bodies have been recovered. The district administration has appealed to residents living in hilly and landslide-prone areas to remain alert, and avoid staying in vulnerable structures during periods of heavy rain.

<><>**N. Gulshan Raina , Jammu, MAIL, 1043 HRS**

**SWATI MP I 30.8.25**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Coastal Karnataka, Himachal Pradesh, Punjab and Uttarakhand today. Met department has also predicted heavy rainfall at isolated places over North East, Bihar, Rajasthan, Gujarat, Delhi, Madhya Pradesh, Maharashtra and parts of South India today. Thunderstorm accompanied with lightning and gusty winds is very likely at isolated places over Andaman and Nicobar Islands, Bihar, Jammu-Kashmir-Ladakh-Gilgit-Baltistan-Muzaffarabad, Jharkhand, Odisha, Telangana and West Bengal and Sikkim today. The weatherman said isolated heavy rainfall is likely to continue over Northwest India during next five days with isolated heavy rainfall over Himachal Pradesh till tomorrow and Uttarakhand till 2nd September.

<><><>ADITYA/SUPARNA/0642 HRS